



మీరు దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్ధిపేట

గురువారం 09 అక్టోబర్ 2025


# పార్టీల్లో వ్యక్తులకే ప్రాధాన్యం

**కష్టకాలంలో పనిచేసిన కేడర్ నిరాశ!**
**టికెట్ల కేటాయింపుపై మండలంలో తీవ్ర చర్చ**
**ఆర్థిక బలం ఉన్నవారికే ప్రాధాన్యం**

**కొండాపూర్ మేజర్ న్యూస్**

స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన నేపథ్యంలో మండల రాజకీయాల్లో కొత్త కలకలం రేగింది. పార్టీ కన్నా వ్యక్తులకే ప్రాధాన్యత పెరుగుతోందన్న ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. నియోజకవర్గ ఇన్‌చార్జీలు తమ సామాజిక వర్గాలకు చెందిన నాయకులను కీలక స్థానాల్లో పెట్టుకొని, వారికి అనుకూలంగా జెడ్పిటిసి, ఎంపీటీసీ టికెట్లు కేటాయిస్తున్నారని పార్టీ అంతర్గత అసంతృప్తులు వెల్లువెత్తుతున్నాయి.

కాంగ్రెస్ ఇప్పటికే అభ్యర్థుల ఎంపిక పూర్తి బి ఆర్ ఎస్ పార్టీ ఇంకా అభ్యర్థుల వేటలోనే ఉంది. ఆర్థికంగా బలమైన నేతలు ఇతర పార్టీల నుంచి వచ్చి టికెట్లు పొందుతున్నారని రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. పార్టీ కోసం సంవత్సరాలుగా కష్టపడ్డ స్థానిక నాయకులు ఈసారి విస్మరించ బడ్డారు. పార్టీ అధికారంలో లేని కష్టకాలంలో జెండా మోసిన కేడర్‌ను పక్కనబెట్టి, కొత్తగా చేరిన ధనికులను ప్రాధాన్యంగా తీసుకుంటున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పార్టీ లీడర్లను, కేడర్ అభిప్రాయాలను పట్టించుకోకుండా వ్యక్తిగత పరిచయాలు, ఆర్థిక బలం ఆధారంగా టికెట్లు ఇస్తున్నారని ఆరోపణలు వెల్లడి అయ్యాయి. మండలవ్యాప్తంగా "డబ్బు ఉన్నవారికే టికెట్" అనే మాట ప్రాచుర్యంలోకి



మిగతా 2 లో..

# ఏడుపాయలలో వరద నష్టాన్ని పరిశీలించిన కేంద్ర బృందం



**పాపన్నపేట మేజర్ న్యూస్:**

భారీ వర్షాలు మరియు వరద ఉధృతి కారణంగా ఏడుపాయల్లో జరిగిన నష్టం అంచనా వేయడానికి కేంద్ర బృందం బుధవారం నాడు ఏడుపాయలలో పర్యటించారు కేంద్ర బృందం సభ్యులు పొన్ను స్వామి, వినోద్ కుమార్, అభిషేక్ కుమార్, ఎస్ఎస్ పింటూ లను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మరియు అడిషనల్ కలెక్టర్ నగేష్ ఆలయ కార్యనిర్వాహణాధికారి చంద్రశేఖర్ మరియు సిబ్బంది వారికి ఘన స్వాగతం పలికారు. కేంద్ర బృందం సభ్యులు రాజ గోపురంలో ఏర్పాటుచేసిన ఉత్సవ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించినారు. అనంతరం ఆలయ కార్యనిర్వహణ అధికారి శాలువా, మెమెంటుతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం వరద పరిస్థితిని సమీక్షించారు. ఎంత నష్టం జరిగింది అనే వివరాలను జిల్లా కలెక్టర్ మరియు ఆలయ సిబ్బంది కేంద్ర బృందానికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమాదేవి, తహసిల్దార్

మిగతా 2 లో..

## ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటి సాధనకు కృషి చేయాలి

**జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య**

**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి**



2 లో..

## వైద్య సిబ్బంది తక్షణ సహాయక చర్యలు చేపట్టాలి

**జిల్లా కలెక్టర్.....హైమావతి**



**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్.....**

రాష్ట్రంలోనె జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ప్రగతిలో ముందు వరుసలో నిలిపేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హైమావతి అన్నారు. బుధవారం ఐడిఓసి సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్య శాఖ ప్రగతిపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తొ కలిసి జిల్లా

మిగతా 2 లో..

## అక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవు




7 లో..

# ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటి సాధనకు కృషి చేయాలి





(మొదటి పేజీ తరువాయి..)

సంగారెడ్డి పట్టణంలోని ఐటిఐ సమీపంలో ఉన్న అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ ను జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఏటీసీ సెంటర్లో కొనసాగుతున్న బోధన విధానం, విద్యార్థులకు అందిస్తున్న సాంకేతిక శిక్షణను పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటిస్తూ, వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటి సాధన కోసం నిరంతరం కృషి చేయాలని సూచించారు. నేటి కాలంలో సాంకేతిక నైపుణ్యం కలిగినవారి కే మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని పేర్కొన్నారు. ఏటీసీ లో అమలవుతున్న కోర్సులు, అధునాతన మిషనరీలు, అభివృద్ధి పనులపై వివరాలను సంబంధిత అధికారుల నుండి అడిగి తెలుసుకున్నారు. ఏటీసీ ద్వారా అందిస్తున్న శిక్షణను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని పరిశ్రమల్లో ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్శనలో ఏటీసీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





## పార్టీల్లో వ్యక్తులకే ప్రాధాన్యం

(మొదటి పేజీ తరువాయి..)

రావడంతో స్థానిక నాయకుల్లో ఆవేదన చెలరేగింది. పార్టీ జెండా మోసి సంవత్సరాలుగా శ్రమించిన నాయకులకు ఈసారైనా గుర్తింపు లభిస్తుందా అనే ప్రశ్న చర్చనీయాంశంగా మారింది.

## ఏడుపాయలలో వరద నష్టాన్ని పరిశీలించిన కేంద్ర బృందం



(మొదటి పేజీ తరువాయి..)

సతీష్ కుమార్, డిప్యూటీ తహసిల్దార్ చరణ్ తో పాటు వ్యవసాయ శాఖ అధికారులు , విద్యుత్ శాఖ అధికారులు, అగ్నిమాపక సిబ్బంది రెవెన్యూ యంత్రాంగం తదితరులు పాల్గొన్నారు

## వైద్య సిబ్బంది తక్షణ సహాయక చర్యలు చేపట్టాలి

(మొదటి పేజీ తరువాయి..)

కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలో డెంగ్యూ వ్యాధి లక్షణాలు ఉన్నాయని గుర్తించిన వెంటనే వైద్య సిబ్బంది అప్రమత్తమై తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని, డ్రైడే పాటించడంతోపాటు, శానిటేషన్ డ్రైవ్, మెడికల్ క్యాంప్ లు ఏర్పాటు చేయాలని. ఆశాల ద్వారా డిశ్చార్జ్ అయిన పేషంట్ లను ఆరోగ్య పరిస్థితిని నేల రోజుల పాటు పర్యవేక్షించేల చూడాలని అన్నారు. ఆర్ఎంపి డాక్టర్లు తెలిసితెలియక నిర్లక్ష్యంగా వైద్యం చేసి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే, వారిపై ఎఫ్ఐఆర్ లు నమోదు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రతినెల ఆర్ఎంపి డాక్టర్ ల పనితీరుపై మెడికల్ ఆఫీసర్ లు తనిఖీలు చేసేలా లక్ష్యాన్ని నిర్దేశించాలని వైద్యాధికారిని ఆదేశించారు. ముందస్తు అనుమతి లేకుండా సిబ్బందికి ఎటువంటి సెలవులు మంజూరు చేయరాదని, ఆబ్సెంట్ అయ్యే వారిపై చర్యలు తీసుకోవాలని, ప్రతి పిఎచ్సిలో 100 శాతం ఏఎన్సి రిజిస్ట్రేషన్ జరగాలని, పిఎచ్సి పరిధిలో మెడికల్ ఆఫీసర్ ల పరిధిలో పర్యవేక్షణ సమావేశాలను నిర్వహించాలని సూచించారు. సెంట్రల్ డ్రగ్ స్టోర్ నుండి ఇండెంట్ ప్రకారం పిఎచ్సి లకు మెడిసిన్ అందించడంలో ఆలస్యం జరగకుండా చూడాలని, ప్రైవేట్ ఆసుపత్రుల్లో జరిగే ప్రసవాలను పర్యవేక్షిస్తూ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందించే వైద్య సేవలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆదేశించారు. రిజిస్టర్ల నిర్వహణ సక్రమంగా జరిగేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్, జిల్లావైద్యాధికారి ధనరాజు, జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్, డాక్టర్లు, ప్రోగ్రామ్ అధికారులు పాల్గొన్నారు.



# తప్పిపోయిన వృద్ధుడు దొరికాడు

**జిన్నారం మేజర్ న్యూస్:**



బొల్లారం మున్సిపల్ పరిధిలోని ఆరో వార్డు బాలాజీ నగర్ కు చెందిన కాశిరెడ్డి నారాయణరెడ్డి (55 ) బుధవారం సాయంత్రం 5:55 గంటల సమయంలో దొరికాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... గత రెండు రోజుల క్రితం కాశిరెడ్డి నారాయణరెడ్డి మతిస్థిమితం లేని కారణంగా అదృశ్యమయ్యాడు. ఈ మేరకు పోలీసులు విస్తృతంగా ఆచూకీ కోసం గాలింపు చేపట్టి కాజీపల్లి లో ఉన్నట్లు తెలుసుకున్నారు. వెంటనే తప్పిపోయిన వృద్ధుడిని క్షేమంగా కుటుంబ సభ్యులకు అప్పగించారు. కుటుంబ సభ్యులు పోలీస్ సిబ్బందికి, కాజీపల్లి వాసులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**జిన్నారం మేజర్ న్యూస్:**

జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని 33/11 కెవి సబ్ స్టేషన్ల పరిధిలోని ఆయా గ్రామాల్లో నేడు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడుతుందని ఏడి దుర్గా బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యుత్ అంతరాయానికి గృహ వినియోగదారులు, పారిశ్రామికవేత్తలు సిబ్బందికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఏఈలు రవీందర్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# న్యాల్కల్ జెడ్పీటీసి బరిలో మారుతి

**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్ :**



న్యాల్కల్ మండల జెడ్పిటీసి బీసీ జనరల్ రావడంతో మల్గి గ్రామానికి చెందిన జట్గొండ మారుతి జెడ్పిటీసి బరిలో ఉంటున్నట్లుగా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు, మాజీ మంత్రి హరీష్ రావు, బీఆర్ఎస్ కార్యకర్తలు తోపాటు రాజకీయ నాయకుల కృషితో జడ్పిటీసిగా పోటీ చేస్తానని అన్నారు. బీఆర్ఎస్ పార్టీలో గతంలో బీఆర్ఎస్ వి మండల అధ్యక్షునిగా, మల్గి గ్రామ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికై ఐదేళ్లు ప్రజలకు సేవలు చేశానని తెలిపారు. అలాగే పార్టీ లో క్రియాశీల కార్యకర్తగా పనిచేస్తూ పార్టీ బలో పేతం కోసం కృషి చేస్తున్నట్టు తెలిపారు. ప్రజలకు సేవ చేయడానికి రాజకీయ రంగంలోకి రావడం జరిగిందని తెలిపారు. ప్రజలకు ఎల్లవేళల సేవ చేయడమే లక్ష్యంగా రాజకీయాల్లో వచ్చానని, ప్రజల సమస్యల కోసం పనిచేస్తూ ప్రజల్లో ఉండి సేవ చేయడం వలన ఎంతో సంతృప్తి ఉంటుందని తెలిపారు. ప్రాణం ఉన్నంతవరకు ప్రజలతో ఉంటూ ప్రజా సమస్యల కోసం పోరాటం చేస్తానని ఆయన తెలిపారు. బీఆర్ఎస్ పార్టీలో పని చేస్తూ ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటానన్నారు. అందుకు జడ్పిటీసిగా అవకాశం ఇస్తే మండలాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు.

# బీఆర్ఎస్‌లో చేరిన మాజీ సర్పంచ్

**కొండాపూర్ మేజర్ న్యూస్**

మల్లేపల్లి గ్రామ మాజీ సర్పంచ్ శివలీల జగదీశ్వర్ బుధవారం అధికార పార్టీ లిభారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)లిలో చేరారు. స్థానిక సంస్థల జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆధ్వర్యంలో కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ, గత రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు అందలేదని విమర్శించారు. "మా పార్టీలో నుంచి వెళ్లిన వారు తిరిగి సొంత గూటికి చేరడం ఆనందదాయకం. బీఆర్ఎస్‌లో ఉన్న స్వేచ్ఛ, ప్రజలతో అనుబంధం ఇతర పార్టీల్లో లేనిది" అని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయంకోసం అందరూ ఏకతాటిపైకి రావాలని, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల స్థాయి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సైబర్ మోసాలపై అవగాహన తప్పనిసరి

## బొల్లారం ఎస్ ఐ లు దశరథ్, కిష్టా రెడ్డి

## కాజిపల్లి, బొల్లారం పారిశ్రామిక వాడల్లో అవగాహన కార్యక్రమాలు






**జిన్నారం మేజర్ న్యూస్:**

సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకోవాలని బొల్లారం ఎస్ ఐ దశరథ్, కిష్టా రెడ్డి లు అన్నారు. బుధవారం గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని కాజీపల్లి పారిశ్రామిక వాడ లోని టిఐ డిసి పరిశ్రమ, బొల్లారం మున్సిపాలిటీ పారిశ్రామిక వాడలోని ఐవివో, మురుగన్ పరిశ్రమలతో పాటు విద్యార్థులకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ లు మాట్లాడుతూ ఆన్లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. వాట్సాప్ లో వచ్చే లింకులు ఓపెన్ చేయవద్దని సూచించారు. సైబర్ నేరాల్లో విద్యావంతులే అధికంగా మోసపోతుండడం బాధాకరమన్నారు. మల్టీ లెవెల్ మార్కెటింగ్ ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్ ఇతర ఆన్లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. ఏ పోలీసు అధికారి నేరుగా వాట్స్అప్ వీడియో కాల్స్ చేయరని డిజిటల్ అరెస్టులు అని ఎవరైనా కాల్ చేస్తే సంబంధిత పోలీస్ స్టేషన్లో వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు. ప్రజల బలహీనతలే సైబర్ నేరగాళ్లకు బలంగా మారిందన్నారు. మారుతున్న టెక్నాలజీ తో మోసగాళ్లు చెలరేగిపోతున్నారన్నారు. అప్రమత్తంగా ఉంటేనే నష్టం జరగదు అన్నారు. సైబర్ నేరగాల చేతిలో నష్టపోతే తక్షణమే 1930 లో ఫిర్యాదు చేయాలన్నారు. ప్రతి ఒక్కరు సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్సైలు కృష్ణారెడ్డి, దశరథ్, పోలీస్ సిబ్బంది జైపాల్, పరిశ్రమ ప్రతినిధులు, కార్మికులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# జాగ్రత్తగా ఉండాలి..!

**మునిపల్లి, మేజర్ న్యూస్ :**

మండల పరిధిలోని బోడిశెట్టిపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ పాండు ఇటీవల గుండె సమస్యకు స్టంట్ వేసుకున్న సందర్భంలో మునిపల్లి మండల బి.ఆర్.ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మంతూర్ శశికుమార్ ఆధ్వర్యంలో పాండును పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల యువత బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆనంద్ రావు మేళ సంఘం సర్పంచ్ శ్రీనివాస్, లింగంపల్లి సర్పంచ్ వెంకటేశం గౌడ్, మొగ్దుంపల్లి సర్పంచ్ అశోక్, ఐదుల్లాపూర్ సర్పంచ్ విఠల్, మండల మైనార్టీ నాయకులు కుతుబుద్దీన్ మండల సోషల్ మీడియా కన్వీనర్ శివకుమార్,, గ్రామ శాఖ అధ్యక్షులు అప్సర్, కంకోల్ గ్రామ అధ్యక్షులు ఖదీర్, నాయకులు సాజీద్, సంపత్ ప్రశాంత్ పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వ పథకలను ఇంటింటికి వెళ్లాలి

**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్ :**

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికి వెళ్లి వివరించాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గొల్ల భాస్కర్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా బుధవారం నాడు మండల కేంద్రమైన న్యాల్కల్ లో బిజెపి నాయకుల సన్నాహాక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని సూచించారు. ఇప్పటి నుంచే కార్యకర్తలు బూత్ స్థాయి నుంచి కష్టపడి పని చేయాలన్నారు. అలాగే గత బీఆర్ఎస్, ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమీలేదన్నారు. అందుకు బిజెపి ప్రజలకు నమ్మకం ఉండడంతోనే ముచ్చటగా మూడుసార్లు అధికారాన్ని కట్టబెట్టి నరేంద్ర మోదిని ప్రధానమంత్రి చేశారని వివరించారు. అదే విధంగా కాంగ్రెస్ ఆరు గ్యారంటిలతో అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేస్తుందన్నారు. గ్రామాల్లో ఎల్ఈడీ లైట్ నుంచి గ్రామ పంచాయతీ బిల్డింగ్ వరకు కేంద్ర బీజేపీ ప్రభుత్వమే నిధులు ఇస్తుందన్నారు. ఈ విషయాలన్నిటినీ ప్రజలకు వివరించి బిజెపి అభ్యర్థులను గెలిపించేలా చూడాలని నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకుడు, మాజీ జెడ్పిటిసి శివాజీ రావు పాటిల్, నాయకులు సతీష్ మహారాజ్, ప్రధాన కార్యదర్శిలు భీమన్న, రాహుల్, ఉపాధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, మండల మాజీ అధ్యక్షుడు ఓంకార్ యాదవ్, నాయకులు ఏక్ నాథ్ రావు పాటిల్, అశోక్ పాటిల్, శ్రీకాంత్, నవీన్ కుమార్, దౌలప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధుల్లో సమయపాలన కీలకం: చంద్రశేఖర్, అదనపు కలెక్టర్

## ఎన్నికల కమిషన్ ఆదేశాలు విధిగా పాటించాలి. స్టేజి వన్ రిటర్నింగ్ అధికారులకు నామినేషన్ల ప్రక్రియ పై శిక్షణ.





**సంగారెడ్డి మెజార్ న్యూస్ ప్రతినిధి...**

2 వ స్థానిక ఎన్నికలు 2025 – ఎన్నికల విధులు నిర్వర్తించే సిబ్బంది సమయపాలన పాటించడం కీలకమని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) చంద్రశేఖర్ అన్నారు. బుధవారం గ్రామ పంచాయతీ ఎన్నికల స్టేజ్ వన్ రిటర్నింగ్ అధికారులకు నామినేషన్ల ప్రక్రియ పై మాస్టర్ ట్రైనర్ కృష్ణ ద్వారా కలెక్టరేట్ ఆడిటోరియం లో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ఎన్నికల స్టేజ్ వన్ రిటర్నింగ్ అధికారులను ఉద్దేశించి అదనపు కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో జరగబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలు రెండు దశల్లో నిర్వహించబడనున్నాయి. ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. నామినేషన్ల ప్రక్రియలో సమయపాలన కీలకమైన అంశం అన్నారు. రిటర్నింగ్ అధికారులు ఎన్నికల నిర్వహణ ప్రక్రియపై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఎన్నికల (నియమావళి) పాటించడం , ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలు,పోలింగ్ కేంద్రాల లో ఓటింగ్ ప్రక్రియ కు తగిన ఏర్పాట్లు పరిశీలన,పోలింగ్ కేంద్రాల వారిగా ఓటర్ల జాబితా సిద్ధం చేయడం, సర్పంచ్,వార్డు మెంబర్ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ రోజున జరిగే కౌంటింగ్ ప్రక్రియకు సరైన ఏర్పాటు చేయడం తదితర ఏర్పాట్లను ఎన్నికల విధిగా పర్యవేక్షించాలన్నారు. ఎన్నికల విధులు నిర్వర్తించే అధికారులు సిబ్బంది తమ విధుల పట్ల పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండి ఎన్నికలు నిష్పక్షపాతంగా పారదర్శకంగా జరిగేలా చూడాల్సిన బాధ్యత వారిపై ఉందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ల ద్వారా నామినేషన్ల దాఖలు పరిశీలన ఉపసంహరణ బ్యాలెట్ పేపర్ తయారీ తదితర అంశాలతో రిటర్నింగ్ అధికారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి సాయి బాబా, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ, శిక్షణ నోడల్ అధికారి రామాచారి, రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకలను గడప గడపకు తీసుకువెళ్లాలి

**రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్**

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమా పథకాలను ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించాలని బిజెపి మండల అధ్యక్షుడు నాగరాజ్ మండల ఇన్చార్జి విట్టల్ రెడ్డి, మరియు ఇతర నాయకులు తెలిపారు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా బుధవారం నాడు మండల కేంద్రమైన రాయికోడ్ లో బిజెపి నాయకుల సన్నాహాక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి వివిధ గ్రామాల ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో 12 ఎంపిటిసిలు గాను మరియు జెడ్పిటిసి పోటీ చేసే అభ్యర్థుల పేర్లను అధిష్టానం కు పంపడం జరిగింది మరియు అదేవిధంగా 12 ఎంపీటీసీలు గాను ప్రతి టీసీ నుండి ముగ్గురు చొప్పున పేర్లను ఎంపిక చేసి అధిష్టానానికి పంపించినట్లు బీజేపీ నాయకులు తెలిపారు అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని సూచించారు.



ఇప్పటి నుంచే కార్యకర్తలు బూత్ స్థాయి నుంచి కష్టపడి పని చేయాలన్నారు. అలాగే గత బీఆర్ఎస్, ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమీలేదన్నారు. అందుకు బిజెపి ప్రజలకు నమ్మకం ఉండడంతోనే ముచ్చటగా మూడుసార్లు అధికారాన్ని కట్టబెట్టి నరేంద్ర మోదిని ప్రధానమంత్రి చేశారని వివరించారు. అదే విధంగా కాంగ్రెస్ ఆరు గ్యారంటిలతో అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేస్తుందన్నారు. గ్రామాల్లో ఎల్ఈడీ లైట్ నుంచి గ్రామ పంచాయతీ బిల్డింగ్ వరకు కేంద్ర బీజేపీ ప్రభుత్వమే నిధులు ఇస్తుందన్నారు. ఈ విషయాలన్నిటినీ ప్రజలకు వివరించి బిజెపి అభ్యర్థులను గెలిపించేలా చూడాలని సూచించారు ఇటీవల కాంగ్రెస్ పార్టీ నుండి బిజెపిలోకి చేరిన మాజీ ఎంపీపీ మొగులప్పకు మండల నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించి పార్టీలోకి ఆహ్వానించారు ఈ యొక్క కార్యక్రమంలో మండల వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రహదారికి మరమ్మతులు చేయించిన ప్రశాంత్ రెడ్డి

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**



మండలంలోని జంమ్గి గ్రామానికి వెళ్లే రోడ్డు అకాల వర్షాలకు రహదారిపై పెద్దపెద్ద గుంతలు ఏర్పడి ప్రయాణానికి నాన్న ఇబ్బందులు పడ్డ జంమ్గి గ్రామ ప్రజలు మనసు చలించిన బిఆర్ఎస్ ఎంపిటిసి అభ్యర్థి అయిన ప్రశాంత్ రెడ్డి మరమత్తు చేయించారు ప్రధాన రహదారి జంమ్గి చౌరస్తా నుండి సుమారు ఐదు కిలోమీటర్ల రోడ్డుపై అక్కడక్కడ పెద్ద గుంతలు ఏర్పడి వాహనాదారులకు ఇబ్బందిగా మారిన తరుణంలో 10 టిప్పర్ల లారీలు మొరం వేయించి జెసిపి సహాయంతో చదును చేయించినట్లు తెలిపారు రహదారికి గుంతలు ఏర్పడడంతో పాఠశాల బస్సులకు మరియు ఇతర వాహనాలకు రోడ్డుపై ఇరుక్కుపోయే పరిస్థితి ఏర్పడింది చలించి ప్రశాంత్ రెడ్డి సొంత డబ్బులతో రహదారికి వరమ్మత్తులు చేపట్టారు ప్రయాణికులకు కొంత మేరకు ఊరిట లభించిందని పలువురు గ్రామ ప్రజలు ప్రశాంత్ రెడ్డి గారికి అభినందించి కృతజ్ఞతలు తెలిపారు



# కాంగ్రెస్ పార్టీ వీడి ఆర్ఎస్ లోకి

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని జంమ్గి ( కే) గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు కాపు సంగారెడ్డి కాంగ్రెస్ పార్టీ విధానాలు నచ్చకపోవడంతో బిఆర్ ఎస్ పార్టీ లో చేరడం జరిగింది అని తెలిపారు ఈయొక్క కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ నాయకులు తుకారాం, ఒగ్గు రమేష్,రాజు, తిరుమల శ్రీకాంత్, ఎంపీటిసి అభ్యర్థి ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మద్యం దుకాణాలకు 30 దరఖాస్తులు

**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్.....**

గత నెల 26 నుండి జిల్లా స్థాయిలో 93 మద్యం దుకాణాలకు దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైనప్పటికీ ఈ నెల 8 వరకు 30 దరఖాస్తులు అందినట్లు సిద్ధిపేట ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ బుధవారం రోజున పత్రికా ప్రకటనలో తెలిపారు. సిద్ధిపేట సర్కిల్ లో 25 దుకాణాలకు గాను 12, గజ్వేల్ సర్కిల్ లో 26 దుకాణాలకు గాను 10,హుస్నాబాద్ సర్కిల్ లో 15 దుకాణాలకు గాను 6,చేర్యాల సర్కిల్ లో 16 దుకాణాలకు గాను 2, మిరిదొడ్డి సర్కిల్ లో 11 దుకాణాలకు ఒక్క దరఖాస్తు రాలేదన్నారు.

# తల్లి బిడ్డను కాపాడిన 108 సిబ్బంది.

**కుకునూరుపల్లి,మేజర్ న్యూస్..**




నెలలు నిండిన గర్భిణీ కి 108 అంబులెన్స్ సిబ్బంది. సుఖ ప్రసవం చేసి తల్లి బిడ్డను ప్రాణహాని నుండి క్షేమంగా కాపాడారు. ఈ ఘటన బుధవారం కుకునూరుపల్లి మండలం మెదినిపూర్ గ్రామంలో జరిగింది. 108 సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం భారతి పురిటి నొప్పులతో బాధపడుతూ 108కి కాల్ చేయగా హుటా హుటిన రాత్రి నాలుగు గంటలకు 108 సిబ్బంది. ఈఎంటి రాజు పైలెట్ వంశీ లు గ్రామానికి చేరుకొని,భారతిని అంబులెన్స్ లో తీసుకు వెళుండగా మధ్య మార్గంలో పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో అంబులెన్స్ లోనే ఆమెకు సుఖ ప్రసవం చేసి మగ బిడ్డకు జన్మనిచ్చింది. కుకునూరుపల్లి పిహెచ్సికి తరలించి తల్లి బిడ్డకు చికిత్స అందించారు. 108 సిబ్బందికి వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# చెరువులో పంటలు మునిగి రైతులకు తీవ్ర నష్టం

## నష్ట పరిహారం చెల్లించాలని ఎం ఆర్ వో కే వినతి



**చేర్యాల మేజర్ న్యూస్...**

చేర్యాల : చేర్యాల మండలంలోని వీరన్నపేట గ్రామంలో సిద్ధిరాం భద్రయ్య అనే రైతుకు చెందిన 822, 823, 824,825, 826 సర్వే నెంబర్లతో పాటు మిగతా రైతులకు చెందిన పట్టా భూములు దాదాపు 40ఎకరాలు వరి పంట వేసి రైతులు సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వర్షాకాలంలో వేసిన వరి పంట పూర్తికాకముందే వర్షలతోపాటు పైపు లైన్,నీటి కాలువల ద్వారా గ్రామంలోని మీదునమ్మ ఏనె చెరువు నిపండంతో పట్టా రైతులకు సంబంధించిన భూములో వేసిన వరి చేను పూర్తిగా నిండా మునిగి చేతికొచ్చిన పంట నేలపాలు కావడంతో రైతులు లబోదిబోమంటున్నారు. ఈ విషయమై చేర్యాల మండల సిపిఐ నాయకులు బుధవారం తహసిల్దార్ దిలీప్ నాయక్ ని కలసి వినతిపత్రం అందజేసి రైతు కుటుంబాలకు నష్టపరిహారం వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, మండల నాయకులు గూడెపు సుదర్శన్, సిద్ధిరాం భద్రయ్య, రైతులు పాల్గొన్నారు.

# సాదబైనామాల సమస్యల పరిష్కారానికి చర్యలు



**మద్దూర్/దూళ్మిట్ట,మేజర్ న్యూస్...**

దూళ్మిట్ట మండలంలోని గ్రామాలలో ప్రభుత్వ ఆదేశాల మేరకు సాదా బైనమల దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు దూళ్మిట్ట తహసిల్దార్ ప్రవీణ్ రెడ్డి తెలిపారు. బుధవారం తహసిల్దార్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2020లో సాదాబై నామాల ద్వారా దరఖాస్తు చేసుకున్న కొనుగోలుదారులకు అమ్మకం దారులకు నోటీసులు పంపడం జరిగిందన్నారు. ఇరువురి అభిప్రాయాలను సేకరించి ప్రభుత్వ నిబంధనల మేరకు దరఖాస్తులను పరిష్కరించనున్నట్లు తెలిపారు. మండలంలో 1275 సాదాబై నామాల దరఖాస్తులు ఉన్నట్టు తెలిపారు. రెవెన్యూ సమస్యలపై నేరుగా కార్యాలయంలో సంప్రదించాలని మధ్యవర్తులను ఆశ్రయించి ఎవరు మోసపోకూడదని సూచించారు. అనంతరం ఇటీవల తహసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన ప్రవీణ్ రెడ్డి ని పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు ఎడవెల్లి చంద్రారెడ్డి, సందింటి లక్ష్మిరెడ్డి, లకావత్ యాదగిరి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోల సాయిలు, నాయకులు జగన్, సుమన్, నరసింహులు, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం

**సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:**






మారుతున్న జీవనశైలికి అనుగునంగా ప్రజలు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, తద్వారా వ్యాదులను ప్రారంభ దశలోనే అరికట్టవచ్చని పుల్లూరు గ్రామ మాజీ ఉప సర్పంచ్ చిట్కుల ప్రసాద్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని పుల్లూరు గ్రామంలో ప్రసాద్ రెడ్డి తన తండ్రి చిట్కుల లింగారెడ్డి జ్ఞాపకార్థంగా లోహిత్ సాయి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా డాక్టర్ బాస్కర్ తో కలసి ఆయన మాట్లాడుతూ శిబిరంలో సాధారణ రోగాల పరిశీలనతో పాటు బిపి, షుగర్, థైరాయిడ్, గుండెకు సంబంధించిన టెస్టులు, మహిళల ఆరోగ్య పరీక్షలు వంటి సేవలు అందించామన్నారు. ప్రజలకు అవసరం ఉన్న వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశామన్నారు. ఈ శిబిరానికి గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వైద్య సేవలను వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది, గ్రామ ప్రజలు నక్క రాజేందర్, భరత్ యాదవ్, పడాల రాజు, పడాల శ్రీకాంత్, బక్క శ్రీనివాస్, యాదగిరి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీఓ విజయ్ కుమార్ ను కలిసిన సిపిఐ నాయకులు.

**చేర్యాల మేజర్ న్యూస్...**



చేర్యాల : చేర్యాల మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీఓగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన కే. విజయ్ కుమార్ ను బుధవారం సిపిఐ నాయకులు శాలువాతో సత్కరించి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ మాట్లాడుతూ.. గత కొన్ని సంవత్సరాలుగా చేర్యాల ఎంపీడీవో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా అంకితభావంతో విధులు నిర్వహిస్తూ ఎప్పటికప్పుడు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూన్నారని వారి సేవలను గుర్తించి మండల పంచాయతీ అధికారి (ఎంపీఓ) గా నియమించినట్లు తెలిపారు. వారు రాబోయే రోజుల్లో అంకితభావంతో పనిచేస్తూ మండల ప్రజలకు మరింత సేవలు అందించాలని కోరారు. సన్మానించిన వారిలో జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, మండల కోశాధికారి నంగి కనకయ్య, సిద్ధిరాం భద్రయ్య, పోనుగోటి శ్రీనివాసరెడ్డి, తదితరులు ఉన్నారు.

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా సహకరించాలి. మద్దూర్ ఎస్సై

**మద్దూర్/దూళ్మిట్ట,మేజర్ న్యూస్...**



ప్రశాంత వాతావరణంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగేందుకు ప్రజలు సహకరించాలని మద్దూరు ఎస్సై షేక్ మహబూబ్ కోరారు. బుధవారం దూళ్మిట్ట మండల మండల కేంద్రంలో ఎంపీడీవో వీర రాజు అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై రాజకీయ పార్టీల నాయకులకు అధికారులు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున పెద్ద మొత్తంలో డబ్బులు తీసుకెళ్లరాదని అన్నారు. నిర్ణీత సమయంలోనే ప్రచారాన్ని కొనసాగించాలని సూచించారు. ఎలాంటి గొడవలు తలెత్తకుండా ముందస్తుగా బైండోవర్లను చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో రాజకీయ పార్టీల నాయకులు లేవనెత్తిన అనుమానాలను అధికారులు నివృత్తి చేశారు. ఈ సమావేశంలో తహసిల్దార్ ప్రవీణ్ రెడ్డి, ఎంపీ ఓ మాధవ్ జాదవ్, జోనల్ ఆఫీసర్ మాడిశెట్టి మీనాంజనేయులు, రిటర్నింగ్ ఆఫీసర్లు వెంకట్ రెడ్డి, మహేందర్ రెడ్డి, జగదీశ్వర్, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి ప్రత్యేకతలను పరిశీలించిన డీఈవో శ్రీనివాస్ రెడ్డి....

**కుకునూరుపల్లి,మేజర్న్యూస్..**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి ప్రత్యేక తరగతులను జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి బుధవారం సాయంత్రం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు పలు సూచనలు చేశారు.పదోతరగతి విద్యార్థి దశలో కీలకమైందని ప్రణాళికలతో కష్టపడి చదువుకొని మంచి మార్కులు సాధించి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. అదేవిధంగా ఇటీవల జిల్లాస్థాయి జూనియర్ బాలికల కబడ్డీ వాలీబాల్ క్రీడలలో ప్రథమ స్థానం పొందిన క్రీడాకారులను అభినందించి రాష్ట్రస్థాయిలో రాణించేలా కృషి చేయాలని విద్యార్థులకు అలాగే పాఠశాల డైరెక్టర్ రాజ్ కుమార్ కు సూచించారు.

# నిజాంపేటలో కేంద్ర బృందం పర్యటన...



రామాయంపేట మేజర్ న్యూస్

నిజాంపేట మండల కేంద్రంలో బుధవారం కేంద్ర బృందం సభ్యుల పర్యటించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లతో పాటు నందిగామ 765 డిజి బ్రిడ్జి,ని అలాగేనిజాంపేట మాల్క చెరువు వద్ద ఉన్నటువంటి బ్రిడ్జి పూర్తిగా దెబ్బ తినడం వల్ల వాటిని కేంద్ర బృందం సభ్యులు పరిశీలించారు. భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న బ్రిడ్జి వివరాలను ఫోటో రూపంలో ఆర్అండ్ బి అధికారులు బృందం సభ్యులకు చూపించారు. భారీ వర్షాలకు నిజాంపేట మండలానికి సంబంధించి ఆస్తి నష్టాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, బృందం సభ్యులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీవో రమాదేవి,తాహసిల్దార్ శ్రీనివాస్, వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి,ఆర్ఐ ప్రీతి, ఇమాద్, మెదక్ విద్యుత్ డివిజన్ఎస్సీ,టీఈ,ఏడి

ఏఈ,లు ఆర్ అండ్ బి అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# బిజెపి నేత రాజిరెడ్డిని పరామర్శించిన మెదక్ ఎంపీ రఘునందన్ రావు

రామాయంపేట మేజర్ న్యూస్



గత 15 రోజుల నుండి తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న నిజాంపేట మండలం కల్వకుంట గ్రామానికి చెందిన బిజెపి పార్టీ సీనియర్ నాయకులు కలచ్చుగారి రాజిరెడ్డి,ని బుధవారం హైదరాబాద్ అల్వాల్ లోని ఆయన నివాసానికి మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు చేరుకొని రాజిరెడ్డి,ని పరామర్శించి ఆరోగ్య యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని ఏదైనా సమస్య ఉన్నట్లయితే నా దృష్టికి తీసుకురావాలని రాజి రెడ్డి,కి ధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట మండల మాజీ సెక్రటరీ సాంబయ్య,శ్రీనివాస్ రోషన్, తదితరులు పాల్గొన్నారు. బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మండలంలో ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

పెద్దశంకరంపేట మేజర్ న్యూస్



ఎంపీటిసి, జెడ్పీటిసి ఎన్నికలకు సంభందించిన ఏర్పాట్లు పూర్తయ్యాయని అసిస్టెంట్ జిల్లా ఎలక్షన్ అథారిటీ అధికారి, ఎంపీడీఓ షాకీర్ అలీ, ఎలక్షన్ అధికారి విజయభాస్కర్రెడ్డిలు తెలిపారు. బుధవారం వారు ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో 12 ఎంపీటిసి, 1 జెడ్పీటిసి స్థానానికి ఎన్నికలు జరగనున్నట్లు, దీని కోసం మండల పరిషత్ కార్యాలయంలో గురువారం నుండి శనివారం సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందన్నారు. ఎంపిటిసిలకు 4 కౌంటర్లు, జెడ్పీటిసికి 1 కౌంటరు ఏర్పాటు చేశామని తెలిపారు. కార్యాలయం వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని, నామినేషన్లు వేసే వారితో పాటు ముగ్గరికి మాత్రమే లోనికి అనుమతి ఉంటుందని, ఎన్నికల నిభంధనలు పాటించాలని సూచించారు.%రి

# ఐకెపి ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం ప్రారంభం...

రామాయంపేట మేజర్ న్యూస్

నిజాంపేట మండల పరిధిలోని తిప్పనగుల్ల గ్రామంలో బుధవారం ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తాహాసిల్దార్ శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించేటప్పుడు నాణ్యత ప్రమాణాలను పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారుు.

# అధికారులు ప్రజలకు జవాబుదారిగా ఉండాలి

పెద్దశంకరంపేట మేజర్ న్యూస్



న్యూస్అధికారులు ప్రజలకు జవాబుదారిగా ఉండాలని ఎంపీడీఓ షాకీర్అలీ అన్నారు.బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆర్టీఐ (రైట్ టు ఇన్ఫరమేషన్ యాక్టు)పై జిల్లా రెవెన్యూ అధికారి ఆదేశాల మేరకు గ్రామకార్యదర్శులకు అవగాహన కల్పించారు. ప్రజలు ధరఖాస్తు చేసుకున్న 30 రోజులలోగా సమాచారం అందించాలని సూచించారు. ఉద్యోగులు తమ బాధ్యతలను సక్రమంగా నెరవేర్చాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ జాకీర్ హుస్సేన్ తదితరులున్నారు

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి..

రామాయంపేట మేజర్ న్యూస్

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన బుధవారం ఉదయం చోటుచేసుకుంది. ఈ మేరకు స్థానికులు కుటుంబ సభ్యులు తెలిపిన కథనం ప్రకారం నిజాంపేటకు చెందిన కొమ్మట ఎల్లం(25) కూలి పని



కొరకు మేడ్చల్ లో పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. రోజు మాదిరిగానే పనికి వెళు_న్న సమయంలో గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో తీవ్ర గాయాలతో సంఘటన స్థలంలోనే మృతి చెందాడు. మేడ్చల్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకుని నిజాంపేట పోలీస్ లకు సమాచారం అందించారు

# రామాయంపేట ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక.

రామాయంపేట మేజర్ న్యూస్

రామాయంపేట ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏ క గ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. రామయంపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా మద్దెల సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా చిర్ర సత్యనారాయణ, కోశాధికారిగా కట్ట ప్రభాకర్, ప్రధాన కార్యదర్శిగా రాగి లింగం, సహాయ కార్యదర్శులుగా రామారపు యాదగిరి, కుస్తీ నారాయణ, ముఖ్య సలహాదారులుగా పాతూరి రమేష్ గౌడ్, ఉడెం దేవరాజు, మర్కు నగేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన రామాయంపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మద్దెల సత్యనారాయణ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా తనను అధ్యక్షునిగా ఎన్నుకున్న సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సభ్యులకు అన్ని విధాలుగా తన వంతు ఎల్లప్పుడు సహకారం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ప్రెస్ క్లబ్ అభివృద్ధితో పాటు సమాజానికి ఉపయోగపడే విధంగా తన ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ పనిచేస్తుందని అన్నారు.



# కేంద్ర బృందం పర్యటన...







## అక్రమాలకు పాల్పడితే చట్టపరమైన

# చర్యలు తప్పవు

**పోలీస్ కమిషనర్....విజయ్ కుమార్...**

**ప్రజల సేఫ్ అండ్ సెక్యూరిటీ కి పెద్దపీట .......**

**ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తాం .**

**అసాంఘిక కార్యక్రమాలను**

**ఉక్కుపాదంతో అణిచివేస్తాం ......**



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్......

క్రైమ్ అగ్నెస్ట్ ఉమెన్ కేసులు ఎక్కువగా జరుగుతున్నాయని ,మహిళా పోలీస్ స్టేషన్ స్నేహిత సపోర్ట్ సెంటర్ భరోసా సెంటర్ ద్వారా కౌన్సిలింగ్ నిర్వహించి తదుపరి కేసులు నమోదు చేయడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ విజయ్ కుమార్ అన్నారు.బుధవారం రోజున కమీషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫోక్సో, రేప్ కేసులలో భరోసా సెంటర్ సేవలు వినియోగించుకోవడం జరుగుతుందన్నారు.భార్యాభర్తలకు సంబంధించిన విషయాలలో కౌన్సిలింగ్ నిర్వహించిన తర్వాత కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. పేకాట, బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించడం పబ్లిక్ న్యూసెన్స్ తదితర అంశాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణ గురించి వివిధ డిపార్ట్మెంట్ అధికారులతో సమన్వయంతో నివారణ చర్యలు చేపట్టడతామన్నారు.మైనర్ డ్రైవింగ్, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా, మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగంగా వాహనాలు నడపడం, వల్లనే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయనీ, వాహనాలు నడిపేటప్పుడు రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కోడ్ ఆఫ్ కండక్ట్ నియమ నిబంధనలను ప్రజలు ప్రజాప్రతినిధులు యువతీ యువకులు అందరూ పాటించాలన్నారు.జిల్లాలో ఉన్న బెల్ట్ షాపులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.ఫ్రీ అండ్ ఫెయిర్ ఎన్నికల నిర్వహించడానికి ప్రజలు ప్రజాప్రతినిధులు రాజకీయ నాయకులు యువతి యువకులు, సహకరించాలన్నారు.జిల్లా యంత్రాంగం తో కలిసి ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహించడానికి ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందన్నారు.ప్రశాంతమైన ఎన్నికలు నిర్వహించడానికి ఐదు చెక్పోస్టులు 26 ఫ్లయింగ్ స్క్వాట్స్ నియమించామని చెప్పారు.డబ్బులు మద్యం సరఫరా చేసి ఓటర్లను ప్రభావితం చేస్తే ఎంతటి వారినైనా వదిలిపెట్టమని హెచ్చరించారు.ఎన్నికల సంఘం చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని అన్నారు.గ్రామాలలో చట్ట వ్యతిరేక కార్యక్రమాలు మరియు ఎన్నికల నిబంధనలు ఎవరైనా ఉల్లంఘించినట్లు డబ్బులు మద్యం పంపిణీ చేస్తున్నట్లు సమాచారం ఉంటే ప్రజలు డయల్ 100 లేదా సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100 కాల్ చేసి సమాచారం అందించాలని సూచించారు. సోషల్ మీడియా ద్వారా కూడా సమాచారం అందించాలన్నారు. కులాలను మతాలను అడ్డుపెట్టుకొని ఓటర్లను మభ్య పెడితే వారిపై చర్యలు తీసుకుంటాం ఓటు హక్కు వినియోగించుకునే వారికి ప్రజాస్వామ్య పరంగా స్వేచ్ఛగా ఓటు వేసే వాతావరణం కల్పిస్తామన్నారు.కేడీలు, డీసీలు, రౌడీలు, సస్పెక్స్ లు వారి ప్రవర్తనను మార్చుకోవాలన్నారు.ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్ట్ మార్టం అనేది ఉచిత ప్రక్రియ ఎవరైనా డబ్బులు అడుగుతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.ఇసుక మట్టి అక్రమ రవాణా పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు, ప్రభుత్వం అనుమతి లేకుండా, అక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు .సుప్రీంకోర్టు డీజీలను నిషేధించడం జరిగిందన్నారు. ప్రజాశాంతికి భంగం కలిగించే విధంగా డీజేలు పెట్టి ర్యాలీలు నిర్వహించినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.మైనర్ డ్రైవింగ్, త్రిబుల్ రైడింగ్ అతివేగము, సైలెన్సర్ మార్చడం, కేకలు వేసుకుంటూ బండ్లు నడపడం మద్యం సేవించి బండ్లు నడిపే వారిపై స్పెషల్ డ్రైవ్ చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఏదైనా సైబర్ నేరం జరిగితే జాతీయ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కు గంటలోపు కాల్ చేసి సమాచారం అందించాలని సూచించారు. పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రజల రక్షణకు సెన్సాఫ్ సెక్యూరిటీ గురించి సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు ప్రజాప్రతినిధులు పోలీస్ శాఖకు సహకరించాలన్నారు.మీడియా వ్యక్తులపై దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మీడియా సమావేశంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ కుశాల్కర్, ఏసీపీలు రవీందర్ రెడ్డి, నరసింహులు, సదానందం, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్ పాల్గొన్నారు.

# నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగేలా చర్యలు తీసుకోవాలి.....

## జిల్లా కలెక్టర్ హైమావతి

**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్......**




జిల్లాలో స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా, ఎన్నికల ప్రవర్తనా నియమావళికి భంగం కలగకుండా ఎంపిటిసి, జడ్పిటిసి మరియు సర్పంచ్ ఎన్నికలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ హైమావతి సూచించారు. బుధవారం జిల్లా కలెక్టర్ హైమావతి, సీపీ విజయ్ కుమార్ లు ఎసిఎల్బి, ఎసి రెవెన్యూ లతో కలిసి ఐడి ఓసి సమావేశ మందిరంలో వనరబుల్, క్రిటికల్ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, సిబ్బంది విధులు తదితర అంశాలపై సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జిల్లాలో స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా ఎంపిటిసి, జడ్పిటిసి మరియు సర్పంచ్ ఎన్నికలు జరిగేలా పకడ్బంది చర్యలు తీసుకోవాలని అన్నారు .జిల్లాలో వనరబుల్, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించాలని, సెక్టోరల్ అధికారులు పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి, ఇబ్బందులను గుర్తించి వాటిని నిర్దేశించిన ఫార్మెట్ లలో నివేదికలను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఇప్పటికే జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళికి అనుగుణంగా టిమ్ లను ఏర్పాటు చేయడం జరిగిదని, వారు క్షేత్ర స్థాయిలో విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. గతంలో జరిగిన సంఘటనలను దృష్టిలో పెట్టుకుని, క్షేత్ర స్థాయిలో పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ఎక్కడ లా అండ్ ఆర్డర్ సమస్యలు తలెత్తకుండా ఎస్ఎచ్ఓ, తహసీల్దార్, ఎంపీడీఓ, గ్రామ స్థాయి అధికారులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులతో మండల, గ్రామ స్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేసి పకడ్బంది నివేదికలు సిద్ధం చేయాలని, మరియు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. క్రిటికల్, సెన్సిటివ్ మరియు హైపర్ సెన్సిటివ్, పోలింగ్ కేంద్రాల్లో సిబ్బంది కొరత లేకుండా ముందుగానే సమీక్షించుకోవాలని, పోలింగ్ రోజు పోలింగ్ సామాగ్రి తరలింపు మరియు పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్, మైక్రో అబ్జర్వర్లు, డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్లను ఏర్పాటు చేయడంతో పాటు, స్ట్రాంగ్ రూమ్ లను సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎసిఎల్బి గరిమా అగ్రవాల్, ఎసి రెవెన్యూ అబ్దుల్ హమీద్, ఏసీపీలు, ఆర్డీఓలు, సీఈఓ, డిఆర్డిఓ, డీపీఓ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# భర్తను హత్య చేసిన భార్య, ఇద్దరు కొడుకులు

## టీవీఎస్ ఎక్సెల్ ఒక ఆటో స్వాధీనం....

## ఆరుగురిని నేరస్తులను రిమాండ్కు పంపిన పోలీసులు....



**కుకునూరుపల్లి,మేజర్ న్యూస్...**

భర్త మద్యం తాగి వచ్చి గొడవ చేస్తున్నాడని నెపంతో భార్య, ఇద్దరు కుమారులు కర్రతో తలపై బలంగా కొట్టి చంపి తాళ్లతో మృతదేహానికి బండరాళ్లు కట్టేసి కూడవెల్లి వాగులో వేసిన ఘటన కుకునూరుపల్లి మండలం తిప్పారం గ్రామంలో చోటుచేసుకుంది. కుకునూరుపల్లి పోలీస్ స్టేషన్లో గజ్వేల్ ఏసిపి నరసింహులు సిఐ లతీఫ్, ప్రెస్ మీట్ లో కేసు యొక్క వివరాలు వెల్లడించారు. కుకునూరుపల్లి మండలంలోని తిప్పారం గ్రామానికి చెందిన సింధు సంతోష భర్త మహేందర్ ఇద్దరు కుమారులు తిప్పారం గ్రామంలో నివసిస్తున్నారు. ఈనెల 4వ తేదీన మృతుడు మహేందర్ మద్యం తాగి కుటుంబ సభ్యులతో గొడవ చేస్తున్నాడని నెపంతో భార్య ఇద్దరు కుమారులు కర్రతో బలంగా తల పైన కొట్టారు. మృతుడు మహేందర్ స్పృహ తప్పి కింద పడిపోయాడు. అదే గ్రామానికి ముద్దపురం ఎల్లయ్య ఇంటి వద్దకు చేరుకొని జరిగిన విషయం అతనికి తెలుపగా ఒకరితోని కాదు అని చెప్పాడు. సంతోష తమ్ముళ్లు సింధు బాలు మచ్చగిరి స్వామి ని ఇంటికి పిలిపించుకొని విషయం చెప్పింది. భార్య సంతోషి ఇద్దరు కుమారులు ఇద్దరు తమ్ముళ్లు ఎల్లయ్య కలిసి ఆటోలో తిప్పారం గ్రామ శివారులో కూడవెల్లి వాగు వద్ద తీసుకువెళ్లారు. మృతుని చేతులను నడుముకు తాళ్లతో బండరాళ్లు కట్టేసి బ్రిడ్జ్ పై నుండి నీటిలో పడేశారు. సోమవారం సాయంత్రం తిప్పారం గ్రామస్తులు కూడవెల్లి వాగులో ఎవరిదో గుర్తుతెలియని మగ వ్యక్తి శవం తేలిందని కుకునూరుపల్లి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఈ విషయం మృతుని భార్యకు తెలిసింది. భయంతో ఇంటిలోనే ఆమె తమ్ముడు బాలు అక్కడికి వెళ్ళాడు. పోలీసులు మృతదేహాన్ని వెలికితీస్తుండగా జేబులో నుంచి ఆధార్ కార్డు చూసి చనిపోయిన వ్యక్తి సింధు మహేందర్ గా గుర్తించారు. మంగళవారం పోలీసులకు నమ్మదగిన సమాచారంతో సంతోష ఇంటికి ఆమెను తమ్ముళ్లు బాబు స్వామిని ఆమె కుమారులను మరియు ఎర్రమళ్ళని ఎల్లయ్యను పోలీస్ స్టేషన్ తీసుకెళ్లి విచారించగా మహేందర్ ను చంపామని నేరాన్ని అంగీకరించారు. నేరస్తుల నుండి టీవీఎస్ ఎక్సెల్ ఆటోను స్వాధీన చేసుకొని నేరస్తులను రిమాండ్ కు పంపామని ఏసిపి తెలిపారు. ఈ కేసును చాకచక్యంగా వివరించిన సిఐ లతీఫ్ ఎస్ఐ శ్రీనివాస్ సిబ్బంది. రత్నాకర్ రమేష్ రవి మైపాల్ రాజు తిరుపతి సుమన్ చంద్రం భూలక్ష్మిలను ఏసీబీ నర్సింలు అభినందించారు. పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా రివార్డులు అందజేస్తామని అన్నారు.

# పాండురంగ ఆశ్రమంలో బావ ఆనంద భారతి 126వ జయంతి ఉత్సవాలు

**మార్కుకు మేజర్ న్యూస్:**

మండలంలోని పాండురంగ ఆశ్రమంలో పాండురంగ ఆశ్రమ వ్యవస్థాపకులు భావానంద భారతి స్వామి వారి నూట ఇరవై ఆరవ 126వ జయంతి ఉత్సవాలు బుధవారం ఆశ్రమంలో అంగరంగ వైభవంగా జరిగాయి. స్వామి వారి సమాధి ప్రాంతాన్ని వివిధ రకాల పుష్పాలతో సుందరంగా అలంకరించారు. స్వామివారికి వివిధ రకాల పుష్పాలు క్షీరాలతో శాస్త్రోక్తంగా అభిషేకం నిర్వహించారు. స్వామివారి జన్మోత్సవంలో భాగంగా ప్రత్యేకంగా పూలతో అలంకరించిన ఊయలలో స్వామివారి చిత్రాన్ని ఉంచి డోలోత్సవాన్ని శోభాయ మానంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి 56 రకాల మధుర పదార్థాలు స్వీట్స్ నివేదించారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థప్రసాద భోజనాలు స్వీకరించాలని నిర్వాహకులు తెలిపారు.

# మతోన్మాధులను విచారణ జరిపి ఉరి తీయాలి..

## జాతీయ మాలమహానాడు రాష్ట్ర పొలిట్ బ్యూరో చేర్మెన్ ర్యాకం శ్రీరాములు..

**దుబ్బాక మేజర్ న్యూస్:**



రాజ్యాంగ బద్ధమైన న్యాయవాద వృత్తిలో ఉన్న లాయర్ దేశ అత్యున్నత న్యాయ వ్యవస్థకు భంగం కలిగే విధంగా భారతదేశ ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న సీజెఐ గవాయ్ పై షూ తో దాడికి ప్రయత్నించడం భారత ప్రభుత్వానికే సిగ్గుచేటని అతనిపై దేశద్రోహం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ర్యాకం శ్రీరాములు ఆగ్రహం వ్యక్తం చేశారు. అయన మాట్లాడుతూ బిజెపి పాలిత రాష్ట్రాలలో ఉన్మాదాన్ని నెత్తికెక్కించుకున్న మతోన్మాదులు దళితులపై అనేక రకాలుగా అఘాయిత్యాలకు పాల్పడమే కాకుండా వారిపై దాడులకు పాల్పడుతున్నారని అన్నారు. భారత రాజ్యాంగం మీద మహనీయులు అంబేద్కర్ మీద చిల్లర ప్రజలను నెత్తికెక్కించుకున్నావని అంటూ ప్రధాన న్యాయ మూర్తిని ఉద్దేశించి మాట్లాడటం చూస్తుంటే ఆ లాయర్ ఎంత ఉన్మాదుల మారాడో తెలుస్తుందని అన్నారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం లో ఉన్న న్యాయ శాఖ మంత్రి కేంద్ర హోమ్ మంత్రి తక్షణమే రాజీనామా చేయాలి అని డిమాండ్ చేస్తూ ప్రజా స్వామ్య భారత దేశం లో ఇక ముందు ఇలాంటి సంఘటనలు జరగవద్దు అంటే బాధితుడిని వాడి వెనుక ఉన్న కుట్ర దారులను విచారణ జరిపి కఠినంగా ఈ విషయం పై వెంటనే భారత ప్రధాని స్పందించాలని డిమాండ్ చేసినారు. ప్రధానన్యాయ మూర్తిపై దాడికి పాల్పడిన ఆ లాయర్ ను న్యాయవాద వృత్తి నుండి శాశ్వతంగా తొలగించాలని దేశ ద్రోహం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్ట్ ప్రధానన్యాయ మూర్తి పై దాడిచేయడం అంటే దేశ న్యాయ వ్యవస్థ పై ఈ దేశ రాజ్యాంగం పై దాడి చేసినట్లేనని విచారం వ్యక్తం చేశారు. ఈ సంఘటన దేశంలోని దళితుల మనోభావాలను దెబ్బతీసినట్టుగా ఎంత గానో గాయ పరుస్తుందని అన్నారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటే దళితుల మనో భావాలను కాపాడాలి అని డిమాండ్ చేశారు.

# నేరస్తుడికి యావజ్జీవ కారాగార శిక్ష

## -సీపీ. ఎస్. యం. విజయ్ కుమార్

**సిద్ధిపేట రూరల్, మేజర్ న్యూస్:**



యువతిని మానభంగం చేయడంతో పాటు, పెళ్లి చేసుకుంటానని మోసం చేసిన కేసులో నేరస్తునికి యావజ్జీవ కారాగార శిక్ష తో పాటు, 1 లక్ష 50 వేల రూపాయల జరిమానా ను ఫస్ట్ అడిషనల్ డిస్టిక్ సెషన్స్ కోర్టు విధించినట్లు సీపీ. ఎస్. యం. విజయ్ కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం 2014 వ సంవత్సరంలో సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక గ్రామానికి చెందిన మహిళ ములుగు మండలంలోని ఒక పాఠశాలలో టీచరుగా కాంటాక్ట్ బేసిక్ పై విధులు ఉద్యోగం చేస్తుండగా, హైదరాబాద్ లోని చింతల్ కు చెందిన పైడి శాంతరాజు తన పిల్లలను ఆ స్కూల్ లో జాయిన్ చేసి, పిల్లల బాగోగులు తెలుసుకోవడానికి, టీచర్ నెంబర్ తీసుకుని, అప్పుడప్పుడు తనతో ఫోన్ లో మాట్లాడుతూ పెళ్లి చేసుకుంటానని నమ్మించి, 2014 డిసెంబర్ నెలలో తాను నివాసం ఉంటున్న అల్వాల్ కు రమ్మని పిలిచి, బలవంతంగా మానభంగం చేసినట్లు తెలిపారు. ఆమె పిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు నేరస్తున్ని అరెస్టు చేసి జ్యుడిషియల్ రిమాండ్ కు పంపి, విచారణ లో వచ్చిన టెక్నికల్ రిపోర్ట్స్ వచ్చిన తర్వాత కేసు పరిశోధన పూర్తిచేసి నేరస్తునిపై కోర్టులో చార్జిషీట్ వేయగా, విచారణ అనంతరం ఫస్ట్ అడిషనల్ డిస్టిక్ సెషన్స్ జడ్జి జయప్రసాద్ నేరస్తునికి మానభంగం కేసులో యావజ్జీవ కారాగార శిక్ష, లక్ష రూపాయల జరిమానా, పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేసినందుకు 7 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, 50 వేల రూపాయల జరిమానా విధించినట్లు తెలిపారు. సంబంధిత బాధితురాలకు 5 లక్షల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వానికి సిఫారసు చేసినట్లు తెలిపారు. సిద్దిపేట ఏసీపి రవీందర్ రెడ్డి, సీఐ శ్రీను, ఎస్సై రాజేష్ లతో పాటు, కోర్టు మానిటర్ ఎస్ఐ గంగరాజు, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ యస్. ఆత్మ రాములు లను సీపీ అభినందించారు. త్వరలో వారిని సన్మానించి నగదు పురస్కారం అందజేస్తామని తెలిపారు.